# భూధరమూ సాగరమూ

## శ్రీమతి సరస్వతి భట్టార్ గారి సౌజన్యంతో

భూధరమూ సాగరమూ

భూతలమూ ఆకసమూ

భరత ధరణి నా గృహం

భరత జాతి నా అహం (భూధరమూ)

మహా బోధి నీడలోన

మహిమ గనిన గౌతముడు (2)

అన్ని దేశముల యందున

అందరిలో ప్రసిద్ధుడూ (భూధరమూ)

రామ కథా మధువనమూ

రమ్య సుధా ఫల రసమూ (2)

కిరీటి అను మహా యోగీ

వరించినది యీ భారతము (భూధరమూ)

అహింసతో హృదయాలనూ

అవలీలగ గెలిచినట్టి (2)

మహాత్ముడే దేశానికి

మహనీయ మహా మహుడూ

భూధరమూ సాగరమూ

భూతలమూ ఆకసమూ

భరత ధరణి నా గృహం

భరత జాతి నా అహం (భూధరమూ)